బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి

- తెల్లం వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించాలి
- గ్రామాల్లో పార్టీ శ్రేణుల విస్తృత ప్రచారం

భద్రాచలం, నవంబర్ 24 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి సాధ్యమని, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో సకల జనులకు వరమని ఆత్మ కమిటీ చైర్మన్ లకావత్ వెంకటేశ్వర్లు అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, బూత్ కమిటీ ఇన్‌చార్జిలు తమ పరిధిలోని బూత్‌ల్లో శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. 176వ పోలింగ్ బూత్(ఎంపీ కాలనీ, గాంధీనగర్ కాలనీ)లో లకావత్ వెంకటేశ్వర్లు ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెల్లం వెంకట్రావును గెలిపించుకోవాలని కోరారు. గులాబీజెండా నిరుపేదలకు అండగా ఉంటుందన్నారు. ఏ రాష్ట్రంలో అమలు కానీ అనేక సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలుచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, హరీశ్, రమేశ్, ప్రవీణ్, శ్యామ్, సంపత్, అక్బర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కే ఓటేయండి

ప్రజలందరికీ సమన్యాయం జరగాలంటే బీఆర్ఎస్‌కే ఓటేయాలని 179వ బూత్ ఇన్‌చార్జి ఈర్ల భారతి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో తాగునీరు, సాగునీరుకు ఇబ్బంది లేకుండా సీఎం కేసీఆర్ ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారని పేర్కొన్నారు.

వాజేడు : మొరుమురులో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

బీఆర్ఎస్‌కు ఓటేయాలని కోరుతున్న ఆత్మ కమిటీ చైర్మన్ లకావత్ వెంకటేశ్వర్లు

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఈర్ల భారతి, పోతురాజు దంపతులు

వెంకట్రావును గెలిపించుకుందాం..

స్థానికుడైన డాక్టర్ తెల్లం వెంకట్రావుకు ఓటేసి గెలిపించుకుందామని 138 బూత్ ఇన్‌చార్జి తాండ్ర నరసింహారావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోటగిరి ప్రభోద్ కుమార్ ఇంటింటి ప్రచారంలో ఓటర్లకు కోరారు. ఈ నెల 30న బీఆర్ఎస్ కారు గుర్తుకే ఓటేయాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్లను అభ్యర్థించారు. డాక్టర్‌గా ఎంతోమందికి ఉచితంగా వైద్యం చేసిన ఘనత ఆయనకుందని, మంచి వ్యక్తికి ఓటేసి గెలిపించుకోవాల్సిన అవసరముందన్నారు.

ఇంటింటి ప్రచారంలో తాండ్ర నరసింహారావు, కోటగిరి ప్రభోద్‌కుమార్

దబ్బనూతలలో..

పర్ణశాల, నవంబర్ 24 : దుమ్ముగూడెం మండలం దబ్బనూతల గ్రామంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావును గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాల్లో ప్రచారం

చర్ల, నవంబర్ 24 : డాక్టర్ తెల్లం వెంకట్రావు విజయానికి పార్టీ శ్రేణులు ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ నాయకుడు కాపుల నాగరాజు కేశవాపురం, గుంపెనగూడెం, దండుపేట గ్రామాల్లో ఓటర్లను కలిసి అభివృద్ధి పథకాలను వివరించారు. ఉద్యమ నాయకుడు కొట్టె నాగేశ్వరరావు, కొంగూరు రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొరుమురులో ముమ్మరంగా ప్రచారం

వాజేడు, నవంబర్ 24 : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని మొరుమురు పంచాయతీ పరిధిలోని బిజినేపల్లి, మొరుమురు గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెల్లం వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. సర్పంచ్ పూసం నరేశ్‌కుమార్, నాయకులు బత్తుల శ్రీనివాస్, పాయం శంకర్‌దాయల్, వీరస్వామి, కుర్సం రాంబాబు, ఎట్టి ముత్తయ్య, కృష్ణారావు పాల్గొన్నారు.

వెంకటాపురం మండలంలో...

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 24 : భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావును గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం వెంకటాపురం, పాత్రాపురం, ఉప్పేడువీరాపురం, ఆలుబాక, రామచంద్రాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వాజేడు, వెంకటాపురం గ్రామాల ఎన్నికల కో కన్వీనర్ గూడవర్తి నర్సింహమూర్తి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు పూజరి ఆదిలక్ష్మి, అట్టం సత్యనారాయణ, సీనియర్ నాయకులు చిడెం రవికుమార్, వేల్పూరి లక్ష్మీనారాయణ, పిల్లారశెట్టి మురళి, ముడుంబా శ్రీనివాసరావు, గడ్డం వివేక్, పెనుమచ్చ మాదురి, ముస్తఫా, శాంతమూర్తి, శేఖర్ పాల్గొన్నారు.

వెంకటాపురం మండలంలో ప్రచారం

పర్ణశాల : దబ్బనూతలలో ప్రచారం చేస్తున్న నాయకులు

చర్ల : కేశవాపురంలో బీఆర్ఎస్ ప్రచారం

పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకం

పాల్వంచ రూరల్, నవంబర్ 24 : మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో శ్రీకనకదుర్గ అమ్మవారికి అర్చకులు శుక్రవారం ఘనంగా పంచామృతాభిషేకం జరిపారు. ఆలయం ఎదురుగా ఉన్న అమ్మవారి జన్మస్థలం వద్ద అర్చకులు మేళతాళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికిష్టమైన పసుపు, కుంకుమ, గాజులు, ఒడిబియ్యం సమర్పించారు. అనంతరం ఆలయంలోని మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం, పంచహారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం నిర్వహించారు. పంచహారతుల కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఈవో రజనీకుమారి, ధర్మకర్తలు పాల్గొన్నారు.

అమ్మవారికి పంచామృతాభిషేకం జరుపుతున్న అర్చకులు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 24 : పట్టణంలోని మేదరబస్తీలో ఉన్న శ్రీరాగా ప్లే స్కేల్‌లో శుక్రవారం 'మేము – మన ఊరు – మన శుభ్రత' అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి ఇళ్ల చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం తరగతి గదుల్లో పిల్లలు పడేసిన కాగితాలు, చాక్లెట్ కవర్లను ఏరి చెత్తబుట్టల్లో వేశారు.. ఆ చెత్తను మున్సిపాలిటీ చెత్తకుండీల్లో వేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ మల్లారపు వరప్రసాద్, ఉపాధ్యాయులు రాంబాబు, సంధ్య, పూజిత, నాగమణి, శ్రీలత పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న విద్యార్థులు

రామయ్యకు సర్వాంగ స్వర్ణ కవచాలంకరణ

రామయ్యకు నిత్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

భద్రాచలం, నవంబర్ 24: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయలో శుక్రవారం అర్చకులు మూలవరులను బెంగళూరుకు చెందిన భక్తులు రూ.5 కోట్లతో తయారు చేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచాలను అలంకరించారు. అనంతరం సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, బలిహరణం, హోమాలు నిర్వహించారు. బేడా మండపంలో సంప్రదాయబద్ధంగా సీతారాములకు నిత్య కల్యాణం చేశారు. కల్యాణంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

రామయ్య సేవలో ఏపీ హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్‌పర్సన్

ఆలయ సన్నిధిలో జస్టిస్ ఎం.సీతారామమూర్తి దంపతులు

భద్రాచలం, నవంబర్ 24: భద్రాద్రి సీతారామచంద్రస్వామిని శుక్రవారం జస్టిస్, ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ మంధాత సీతారామమూర్తి దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు స్వాగతం పలికారు. దర్శనం తర్వాత స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

ఉమా రామలింగేశ్వరుని ఆలయంలో మహాయాగం

మహాయాగంలో పాల్గొన్న భక్తులు

చర్ల, నవంబర్ 24: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పాతచర్ల ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం అర్చకులు రుద్రహోమం, మహాపాశుపత రుద్రాభిషేకం, యాగం చేశారు. అమ్మవారికి లక్ష కుంకుమ పూజ, లక్ష పత్రిపూజ నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

విశ్రాంత ఉద్యోగులు ఐడీ నంబర్ ఇవ్వండి

సమావేశంలో మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు, నాయకులు

భద్రాచలం, నవంబర్ 24: విశ్రాంత ఉద్యోగుల్లో సర్వీస్ పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్ పొందుతున్న వారిలో కొందరికి అక్టోబర్‌కు ఫ్యామిలీ పెన్షన్‌కు 5శాతం ఐఆర్ అందలేదని, వారు పట్టణంలోని ఎస్టీవో కార్యాలయంలో ఐడీ నంబర్ వివరాలు ఇవ్వాలని ఆల్ పెన్షనర్స్ సంఘం డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు తెలిపారు.